విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 03, మే 2023

విద్యతోనే అభివృద్ధి హక్కులు సాధ్యం

జూనియర్ సివిల్ జడ్జి బండి సుభాన్ వెల్లడి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: పట్టణంలోని గోల్డెన్ బెల్స్ ఉన్నత పాఠశా లలో అంతర్జాతీయ సోమవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల జీన్స్ ఫాదర్ అధ్యక్షతన అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా జడ్జ సుభాన్ మాట్లాడుతూ విద్యతోనే హక్కులు అభివృద్ధి సాధ్యమవుతుందని బాల బాలికలకు సూచించారు. 1954 నవంబర్ 20 నా ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల దినోత్సవం గా ప్రకటించిందని, విద్య వైద్యం ఆహారం వంటి హక్కులు కచ్చితంగా ప్రపంచవ్యాప్తంగా అమలు చేయాలని తీర్మానం అప్పటికే ప్రకటించడం జరిగిందన్నారు బాలల అభివృద్ధి దినోత్సవంగా ఈరోజును చెప్పుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఎస్ఐ యువరాజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేంద్ర, లాయర్లు తిప్పేస్వామి, దాదాకలో దిలీప్ పాఠశాల అధ్యాపకులు ఫాదర్ అరుణ్, ఫాదర్ జనార్ధన్, ఫాదర్ ప్రదీప్, డివి సురేష్, రూపేష్ మరియు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కరించాలి ..

విశాలాంధ్ర-రాయదుర్గం,రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మున్సిపల్ కార్యాలయాల ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక కూడలి నుండి పనిముట్లతో కార్మికులు కొత్త మున్సిపల్ కార్యాలయం వరకు ప్రదర్శన ర్యాలీ చేపట్టి, అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద గంటపాటు ధర్నా నిర్వహించి, మేనేజర్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు రాము, మల్లేష్, తిప్పేస్వామి, వన్నూరు స్వామి, ఆదిలక్ష్మి, వన్నూరమ్మ, నాగరాజు, తిప్పేరుద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బంగి శివ, సిఐటియు నాయకులు మధు, రమేష్, కృష్ణ నాయక్ ,ఎస్ నాగరా, సుభాన్ పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ ప్రారంభానికి మంత్రికి ఆహ్వానం

విశాలాంధ్ర-కూడేరు: ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్‌ని సోమవారం వారి క్యాంపు కార్యాలయంలో కూడేరు మండలం పి.నారాయణ పురం గ్రామంలో నూతన సబ్ స్టేషన్, నూతన సచివాలయం రైతు భరోసా కేంద్రం వైస్సార్ హెల్త్ క్లినిక్ ప్రారంభం చేయడానికి ఆహ్వానిచడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందించి సోమవారం 27 ప్రారంభించ డానికి వస్తున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎం. నారాయణ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, కరుట్లపల్లి శంకరయ్య, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం గాలికి

- మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: ఏపీ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో వైఎస్ జగన్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి విమర్శించారు. సోమవారం నగరంలోని 39 వ డివిజన్లో బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ గత ప్రభుత్వంలో చేసిన పనులతో కూడిన కరపత్రాలు అందిస్తూ, గ్యారెంటీ బాండ్లను అందించారు. ఈ అయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు జనసేనను కలుపుకొని 11అంశాలతో కూడిన గ్యారెంటీ బాండ్లను ప్రజలకు అందిస్తున్నామని, ప్రజలలో విశేష స్పందన వస్తోందన్నారు. ప్రజలకు టీడీపీపై విశ్వాసం ఉందని, కొందరు దుర్నీతితో ఓటీపీ నంబర్లు ఇవ్వవద్దని చెబుతున్నా ప్రజలు టిడిపిపై నమ్మకంతో ఓటీపీలు చెప్పి ప్రమాణ పత్రాన్ని తీసుకుంటున్నా రన్నారు. గత ప్రభుత్వంలో నగర అభివృద్ధికి కృషిచేసి నగరంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, అభివృద్దే ధ్యేయంగా పని చేశామన్నారు. తాము చేసిన అభివృద్ధి నగరంలో కనిపిస్తోందని, వైసిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగు న్నరేళ్లు గడుస్తున్నా నగరంలో ఎలాంటి అభివృద్ధి లేదన్నారు. కార్యక్రమం లో నటేష్ చౌదరి, చేవల హరి, బంగి నాగ, ముక్తియార్, గుర్రం నాగభూషణ, గోపాల్ గౌడ్, బోయపాటి బాలప్ప, జేయం భాష, డాక్టర్ లక్ష్మీప్రసాద్, చెరుకు తోట పవన్, రామాంజనేయులు, శిరిసాల రాంబాబు, రామానాయుడు, కుమార్, మురళి, గంగవరం అంజి, తెలుగు మహిళలు బుల్లె శివ బాల, జానకి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్కేలో వైయస్ విగ్రహం ఏర్పాటు నిర్ణయాన్ని విరమించుకోవాలి

ఏఐఎస్ఎఫ్ ,ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎ పిడిఎస్యు నిరసన

విశాలాంధ్ర - జేఎన్టీయూపీ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో రాజకీయ నాయకుల విగ్రహాలు పెట్టడాన్ని ఖండిస్తూ సోమవారం ఏఐఎస్ఎఫ్ ,ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ ,పిడిఎస్యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పోలీసులు విద్యార్థి సంఘం నాయకులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ఏఐఎస్ఏ యూనివర్సిటీ కార్యదర్శి రాజు నాయక్ ,పిడిఎస్యు నగర అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయం అనేది రాజకీయాలకు అతీతంగా ఉండాలి. నేడు అధికార పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే రేపటి రోజున ప్రభుత్వం మారితే మరొక పార్టీ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేస్తారని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పెట్టడం కేవలం తన వైస్ చాన్సలర్ పదవి కాపాడుకోవడం కోసమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెప్పు పొంది తన పదవీ కాలం పొడిగించుకోవడం కోసమే విశ్వవిద్యాలయంలో రాజకీయ నాయకుల విగ్రహాలు పెట్టడం జరుగుతుందని మండిపడ్డారు. యూనివర్సిటీలో విద్యార్థులు ఎలా చేరాలి యూనివర్సిటీ ఎలా అభివృద్ధి చెందాలి దానిపైన ఆలోచించాల్సింది వైస్ ఛాన్సలర్ అన్నారు. వైస్ ఛాన్సలర్ యూనివర్సిటీని పూర్తిగా భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. గతంలో యూనివర్సిటీలో లా డిపార్ట్మెంట్ మూసివేయాలని యూనివర్సిటీలో మృత్యుం జయహోమం నిర్వహించాలని, ఎంఏ అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్సును మూసి వేయాలని ఇలా విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్న వైస్ ఛాన్సలర్ రామ కృష్ణారెడ్డికి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తే సదరు నిర్ణయాలను వెనక్కి తీసుకున్నారని గుర్తు చేశారు. ఒకవేళ యూనివర్సిటీలో విగ్రహాలు ఏర్పాటు చేయాలని మీకు అంత ప్రేమ ఉంటే దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలు పెట్టాలన్నారు. రాజకీయ నాయకుల విగ్రహాలు పెడితే వామపక్ష అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ ,నాయకులు హరిక్రిష్ణ నారాయణస్వామి, ఆనంద్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గిరి నాయకులు శివబందీశ్ పాల్గొన్నారు.

ఎప్పటికప్పుడు అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి..

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తోపాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ గాయత్రి దేవి, ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు సుధారాణి, ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజల నుంచి 437 అర్జీలను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ఎప్పటికప్పుడు జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అర్జీల పరిష్కరించడంపై ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు నిత్యం మానిటర్ చేయాలన్నారు. సకాలంలో సంతృప్తికర స్థాయిలో అర్జీలను పరిష్కరిం చాలని, నాణ్యతగా అర్జీలను పరిష్కరించి రీఓపెన్ కాకుండా చూడాలని ఆదేశించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రకి సంబంధించి జిల్లాలో ఈనెల 26వ తేదీ నుంచి జనవరి 26వ తేదీ వరకు 60 రోజుల పాటు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి విస్తృతంగా తెలియజేయాలన్నారు. ఇందులో భాగంగా ఐఈసి యాక్టివిటీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, మెప్మా పిడి విజయలక్ష్మి, డీపీఓ ప్రభాకర్ రావు, ఎల్డిఎం సత్యరాజ్, డిటిసి వీర్రాజు, డిఎస్ఓ శోభారాణి, నగర పాలకసంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి పాల్గొన్నారు.

రహదారుల గురించి మాట్లాడే నైతిక హక్కు టీడీపీకి లేదు

విశాలాంధ్ర-కదిరి: తాలూకా పరిధిలోని రహదారుల గురించి మాట్లాడే నైతిక హక్కు టీడీపీ నాయకులకు లేదని ఎమ్మెల్యే డా. పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడిగా నిర్వహించిన రోడ్ల గుంతల మయం కార్యక్రమంపై తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో గత 30 సంవత్సరాలలో ఎన్నడూ జరిగని అభివృద్ధి చేసామన్నారు. కదిరి ప్రజల స్వప్నంగా మిగిలిపోయిన బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టి రూ.230కోట్లతో త్వరలోనే పూర్తి చేయబోతున్నమని కాలేజీ సర్కిల్ నుండి చావడి వరకు రోడ్డు విస్తరణ పనులు చెయ్యడమే కాకుండా, మున్సిపాలిటీలో నాలుగు అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మించి రూ.18 కోట్లతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అద్భుతమైన భవనాన్ని నిర్మిస్తునామని తెలిపారు. ప్రతి సచివాలయం పరిధిలో రూ.20 లక్షలతో పనులు చేపట్టమన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 100 కోట్లు ఖర్చు చేసి 150 గ్రామాలకు పైగా తారు రోడ్లు, సిమెంట్ రోడ్ల అప్రోచ్ రోడ్ల వేసామన్నారు. 70 సంవత్సరాల ముందు నిర్మించిన తలుపుల నంబులపూలకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థానంలో నూతన భవనాలను నిర్మించుకుని ప్రారంభిచుకున్నామన్నారు. ప్రతి వైద్యశాలను ఆధునికీ కరించు కున్నామన్నారు. కదిరి రోడ్డు విస్తరణ పనులు, రెండు శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కోనేరు పనులు వీటిని కూడా త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గాండ్లపెంట ఎంపిపి జగన్, దేవస్థాన కమిటీ చేర్మన్ గోపాల కృష్ణ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-తాడిపత్రి: గ్రంధాలయాలు ప్రతి ఒక్క రికి విజ్ఞానాన్ని అందించే భాండాగారాలని ఎంఈఓ నాగరాజు విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని జూనియర్ కళాశాల వద్ద ఉన్న గ్రంథాలయంలో సోమవారం గ్రంథా లయాధికారి బి.రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు, బహుమతుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి వై. నాగరాజు రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయులు సూర్యనారాయణ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు సేతు, వీరారెడ్డి నారాయణప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండి పుస్తకాలను చదివే అలవాటు అలవర్చుకోవాలని అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపేసాధనమే పుస్తకమని తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలలో నిర్వహించిన పోటీలలో విజేతలకు ప్రముఖులచే బహుమతుల ప్రధానం చేశారు. విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు.

స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు పరిహారం ఇవ్వాలి..

విశాలాంధ్ర-ఉరవకొండ: వర్షాభావ పరిస్థితుల వల్లనష్టపోయిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్టపరిహారమిచ్చి రైతులను ఆదుకోవాలని కౌలు,రైతు సంఘం నాయకులు సోమవారం ఉరవకొండ, వజ్రకరూర్ తాసిల్దార్ కార్యాలయాల ముందు నిరసన తెలిపారు. అనంతరం స్పందనలో నాయకులు మధుసూదన్, విరుపాక్షి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లలో వర్షాలు రాకపోవడంతో వేరుశనగ, కందిపప్పు, ఆముదం, జొన్న, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిని నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపరిహారం అంచనాల కోసం ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో రైతులకు తీవ్రంగా నష్టం వచ్చేలా ఉందని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పంటలు సాగు చేయడానికి 45వేలు అవుతుండగా ప్రభుత్వం నిబంధనల ప్రకారం కేవలం 6800 మాత్రమే రైతులకు అందుతుందని అన్నారు. పంటలు సాగు చేసిన రైతుకు 50 వేలు వర్షాభావం వల్ల సాగు చేయని రైతులకు 30,వేలు చొప్పున పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద రెండు వందల రోజులు పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలన్నారు, కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు రంగారెడ్డి,బాల రంగయ్య, రైతు సంఘం నాయకులు రవికుమార్, సిద్ధప్ప, రామచంద్ర, వజ్రకరూర్ నాయకులు సుధాకర్,రంగయ్య,విజయ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల అభివృద్ధి

విశాలాంధ్ర-తాడిపత్రి: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల అభివృద్ధిని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు మాదిగ పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయం వద్ద సోమవారము చలో విజయవాడ యుద్ధభేరి మహాసభను. విజయవంతం చేయాలని ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసులు మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు తెలుగు రాష్ట్రాల చైర్మన్ శ్రీ పేరు వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో మాదిగల యుద్ధభేరి మహాసభ నిర్వహిస్తారన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మా పార్టీ గెలిస్తేనే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చారు. కానీ ఆ మాటను మాదిగలకు అన్యాయం చేసి తెలంగాణలో ఆయన బిజెపి గెలుపు కోసం మందకృష్ణ మాదిగను అడ్డం పెట్టుకుని మొన్న 11వ తారీఖున బిజెపి బహిరంగ సభ పెట్టి మందకృష్ణ మాదిగ లకు తప్పుదారి పట్టిస్తూ గతంలో తెలుగు రాష్ట్రాలను విడదీసిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం అయిన తర్వాత మందకృష్ణకి ఏపీ మాదిగలు కానరా లేదా. బిజెపి ప్రభుత్వానికి వర్గీకరణ తాకట్టు పెట్టిన మందకృష్ణని మాదిగలు నమ్మరు. అందుకని తెలుగు రాష్ట్రాల చైర్మన్ పేరు పోగు వెంకటేశ్వరరావు తలపెట్టిన మాదిగల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు బిజెపి ప్రభుత్వం వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 30న మాదిగల పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు డి. చంద్రశేఖర్ నాయకులు తిమ్మాపురం చంద్ర, శీను, పల్లె భాస్కర్, జూటు రామకృష్ణ, బి.చిన్న రంగయ్య,కొలిమి రాజా, దూల నాగేంద్ర పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిని నివారించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: ఎయిడ్స్ వ్యాధిని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వైద్యాధికారిణి శ్రీలక్ష్మీ, రీడ్స్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక కేజీబీవీ పాఠశాల, ఆర్డీటీ పాఠశాలలో రీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు, ఆరోగ్యవంతమైన జీవితం కోసం ఎయిడ్స్ వ్యాధిని సంపూర్ణంగా నియంత్రించేందుకు కృషి చేయాలన్నారు. ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదన్నారు. అనంతరం ఆర్డీటీ పాఠశాల ఆవరణలో రంగోలి పోటీలు నిర్వహించి, మహిళలకు బహుమతులు ఇచ్చారు.

టిడిపి నాయకుల మాటలను నమ్మిమోసపోవద్దు..

మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవను నమ్మి ప్రజలు మోసపోవద్దని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు సోమవారం పట్టణంలోని గ్రామసచి వాలయం -5 లో 'వైఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పార్టీ జెండాను సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. సభలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన ఏఒక్క హామీని అమలుచేయలేదని, కండువాలు కప్పుకున్న వారికి మాత్రమే పథకాలు అందాయని, జన్మభూమి కమిటి సభ్యులు పథకాల పేరుతో దోచుకుతిన్నారని ఆరోపించారు.చంద్రబాబు పాలనంతా కరువు కాటకాలు విలయతాండవం చేశాయన్నారు. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు ఎన్నికలు దగ్గరపడటంతో ప్రజలు గుర్తువస్తున్నారని, మరోమారు ఆయనను నమ్మి మోసపోవద్దని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వార ఈనలు గున్న రేళ్లలో 4 లక్షల 65 వేల కోట్లు ప్రజలకు అందిం చడం జరిగిందని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ 99.5 శాతం హామీలన్ని అమలు చేశారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే ఇప్పుడున్న పథకాలు కొనసాగుతాయని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, సర్పంచ్ లలిత, ఎంపిపి నరసింహులు, జడ్పిటిసీ ఏసీ పార్వతమ్మ, ఈఓఆర్డీ చంద్రమౌళి పాల్గొన్నారు

నాడు పండ్ల తోటలకు ప్రోత్సాహకాలు..

నేడు అరకొర రాయితీలు.. కాలవ సెల్ఫీ ఛాలెంజ్



విశాలాంధ్ర-కణేకల్లు: అనావృష్టికి నెలవైన అనంతపురం జిల్లాను హార్టీకల్చర్ హబ్ గా మార్చాలనే దృఢ నిశ్చయంతో పెద్దఎత్తున పండ్ల తోటల పెంపకాన్ని గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రోత్సహించిందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా కనేకల్లు క్రాస్ లో టీడీపీ హయాంలో డ్రిప్ ఏర్పాటు చేసిన ద్రాక్ష తోటలో సోమవారం ఆయన 32వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. 2014-19 మధ్యలో నారా చంద్రబాబు నాయుడు 90 శాతం రాయితీ కింద రైతులకు డ్రిప్ పరికరాలు మంజూరు చేశారన్నారు. ఒక్కో రైతు కుటుంబానికి రూ.5 లక్షల వరకు ప్రభుత్వ రాయితీ అందిందన్నారు. ద్రాక్ష, చీనీ, బొప్పాయి, దానిమ్మ తదితర పండ్ల తోటలకు సబ్సిడీ అందించామన్నారు. ద్రాక్షకు పందిరి వేయడానికి హెక్టారుకు రూ.2.60 లక్షల సబ్సిడీ కింద టిడిపి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించిందన్నారు. రైతుకు అడుగడుగునా సహాయం అందించాలని, ఏ రైతు పండ్ల తోటల పెంపకంలో ఇబ్బందులు పడకూడదని బ్యాంక్ రుణాలతో పాటు ప్రభుత్వ సబ్సిడిలు అందించామన్నారు. లబ్దిదారుడి నామమాత్రపు వాటాతో పండ్ల తోటలను అభివృద్ధి చేశామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాయదుర్గం నియోజకవర్గంలో 5,250 మంది రైతులకు రూ.45 కోట్లు డ్రిప్ సబ్సిడీ అందించామని తెలిపారు. ప్యాక్ హౌస్, పందిళ్లకు కూడా మరో రూ.8 కోట్ల వరకు ఉద్యానవన రైతులకు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో ఎంతమంది రైతులకు సబ్సిడీ కింద డ్రిప్ పరికరాలు అందించారో చెప్పాలని ఎమ్మెల్యే "కాపు"ను నిలదీశారు. ఎన్ని ఎకరాల్లో పండ్ల తోటలను విస్తరించారో చెప్పాలన్నారు.

ఈనెల 27న కులగణన గ్రామ సచివాలయాల్లో ప్రారంభం..

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం: బుక్కరాయసముద్రం మండలంలో ఈనెల 27 న అన్ని గ్రామ సచివాలయంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, కులగనన సర్వేర్ కు సూపర్వైజర్ కుల గణన చేపట్టనున్నట్లు బి కే ఎస్ ఎంపీడీవో తెలిపారు. మంగళవారం వెంకటాపురం, కేకే అగ్రహారం, దండువారిపల్లి ,చెన్నంపల్లి, రెడ్డిపల్లి కొర్రపాడు, సిద్ధరాంపురం వడియం పేట, గోవిందపల్లి సచివాలయ ఉద్యోగులకు కుల గణన పైప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించినట్లు పేర్కొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు పొడిగింపు పట్ల

సీఎం కి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును మూడేళ్ల నుంచి ఎనిమిదేళ్లకు పొడిగించడం పట్ల ఉరవకొండ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఉరవకొండలో వారు విలేకరులతో మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం నిబంధనలను సవరించి రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అధికారిక ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రైవేటు పాఠశాలల యజమానులు ఇటీవల ఎమ్మెల్సీలుగా గెలిచిన ఎంవీ రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలతోపాటు ఎమ్మెల్సీ కల్పలతారెడ్డికి విజ్ఞప్తి చేయగా ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రితో చర్చించి ఈ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. డిసెంబర్ 31 వరకు రెన్యువల్ గడువును పెంచడం జరిగింది అన్నారు. ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రికి ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నాయకులు రఘు రాములు, నిజాముద్దీన్, గోవర్ధన చౌదరి, కిరణ్ కుమార్, కిరణ్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు వ్యక్తి వికాసానికి, విజ్ఞాన సంపదకు నిలయాలు

గ్రంథాలయ చైర్మన్ ఉమామోహన్ రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రంథాలయాలు వ్యక్తి వికాసానికి, విజ్ఞాన సంపదకు నిలయమని గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం ఉమామోహన్ రెడ్డి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశాన్ని రాప్తాడు గ్రంథాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. లైబ్రేరియన్ వీరనారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎల్ఎం మోహన్ రెడ్డి, ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, వైస్ ఎంపీపీ, వైసీపీ యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి హాజరయ్యారు. చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమానికి జీవితాంతం విశేష కృషి సల్పిన అయ్యంకి వెంకట రమణయ్య సేవలు ఎనలేనివన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వివిధ పోటీల్లో పాల్గొన్నప్పుడే గుర్తించవచ్చన్నారు. సెల్‌ఫోన్‌లకు బానిసలు కాకుండా గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని సముపార్జించి, ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోడంతోపాటు నిత్యం వార్తాపత్రికలను చదవాలని, భవిష్యత్తులో గ్రంథాలయాల ఉనికిని కాపాడుకోవాలన్నారు. గ్రంథాలయ వనరులను సద్వినియోగం చేసుకుని మహనీయుల జీవిత చరిత్రలు, పోటీతత్వం, వ్యక్తిత్వ వికాసం, సాహిత్యం తదితర పుస్తకాలను ఎక్కువ సంఖ్యలో చదవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రంథాలయాలు- వాటి ప్రాముఖ్యతపై వ్యాసరచన, డ్రాయింగ్, స్వాతంత్ర సమరయోధులపై వక్తృత్వ పోటీలు నిర్వహించగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, రెండు, మూడు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ గోవిం దు, సిబ్బంది ముత్యాలమ్మ, సీనియర్ పాఠకులు బుల్లె నాగన్న, ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత కంటి అద్దాల పంపిణీ

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని వేములపాడు మండల పరిషత్ పాఠశాలలో సోమవారము తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమములో భాగంగా, జిల్లాసివిల్ సర్జన్ డా.సైదన్న ఆదేశాల మేరకు 28 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు చేశారు. వారిలో నలుగురికి కంటిఅద్దాలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జి హెడ్ మాస్టర్ లక్ష్మీనారాయణ, విద్యార్థులు,తదితరసిబ్బందిపాల్గొన్నారు.

ఎకరాకు రూ50 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర-కూడేరు: రైతులు పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల నష్టపరిహారం చెల్లించాలని. వర్షాభావం వలన పంటలు వేయని రైతులకు ఎకరాకు 30000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం.ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ తీవ్రవాస్యభావ పరిస్థితుల వల్ల దాదాపు నాలుగు సంవత్సరాలుగా పంటల పండక అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులకు బ్యాంకు రుణాలు రద్దుచేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనులను 200 రోజులు కల్పిస్తూ కనీసం రోజువారి కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం వినతిపత్రం రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటేష్, నారాయణరెడ్డి, కరీం, వీరప్ప, చిదంబరమ్మ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 21, నవంబర్ 2023

సత్యసాయి బాబా జయంతి వేడుకలకు పటిష్ట భద్రత

వేడుకల్లో పాల్గొననున్న రాష్ట్రపతి, గవర్నర్ భద్రత ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్, డిఐజి, ఎస్పీ..

విశాలాంధ్ర-పుట్టపర్తి: సత్య సాయిబాబా 98, జయంతి వేడుకలకు, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గవర్నర్ అబ్దుల్ నజీర్గారులు 22న రానున్న నేపథ్యంలో కలెక్టర్ పి.అరుణ్ బాబు, డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, రవి ప్రకాష్ సత్యసాయి, అనంతపురం జిల్లా ఎస్పీలు ఎస్పీ మాధవ రెడ్డి, ఏఎస్ఎల్ అధికారులతో పోలీస్‌భద్రత ఏర్పాట్లపై ట్రస్ట్ అధికారులు, రెవిన్యూ అధికారులతో సోమవారం సత్య సాయి విమానాశ్రయంలో రాష్ట్రపతి, గవర్నర్, పర్యటనపై ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రశాంతి నిలయం, సత్యసాయి విమానాశ్రయంలో రాష్ట్రపతి దిగే ప్రాంతంలో చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి నుండి రాష్ట్రపతి రోడ్డు మార్గం గుండా ప్రశాంతి నిలయం వరకు రోడ్డుకు ఇరువైపులా భారీ గేట్లు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం, సాయి కుల్వంత్ హాల్ శ్రీనివాస్ గెస్ట్‌హౌస్ సాయి హీరా కన్వెన్షన్ హాలులో ట్రస్ట్ సభ్యులుతో కలిసి రాష్ట్రపతి సభా వేదిక వద్ద ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టాలి అన్న విషయాలపై చర్చించారు. బాబా జయంతి వేడుకలను విజయవంతం చేసేందుకు ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా పటిష్ట పోలీసు భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, ఎస్పీ ఎస్పీ మాధవ్‌రెడ్డి తెలియజేశారు. రాష్ట్రపతి గవర్నర్ రాకతో పాటు ప్రపంచవ్యాప్తంగా వేడుక లలో పాల్గొనేందుకు దేశ, విదేశాల నుండి భక్తాదులు పాల్గొనే అవకాశం ఉంటుందని.. 2000, మంది పోలీసులను ఏర్పాటు చేశామని, వివి.ఐ.పీల ప్రోటోకాల్ విధులు, తదితర ముఖ్యఅంశాలపై దృష్టి సారించాలని, ట్రాఫిక్, పార్కింగ్ సమస్య తలెత్తరాదని అన్నారు. గణేష్ గేట్ గోపురం, వెస్ట్ గెట్, శాంతిభవన్, సాయి కుల్వంత్, భోజన సము దాయాల శిబిరాలు, ప్రశాంతి నిలయం పరిసర ప్రాంతాల లోపల, బయట గట్టి బందోబస్తు చేపట్టాలని సూచించారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి..

విశాలాంధ్ర-కదిరి: తమ సమస్యలను తక్షణమే పరిష్కారం చూపాలని అంగన్వాడీలు సిడిపిఓ రాధికకు వినతిపత్రం అందజేశారు. సోమవారం సిడిపిఓ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ పిల్లల అభివృద్ధి పథకానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ పథకానికి కావలసిన నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న కార్యకర్తల జీతాలు, సెంటర్ అద్దెలు, కూరగాయల బిల్లులు, చెల్లించాలని కోరారు. ఎఫ్ఆర్ఎస్ యాప్, రద్దు చేయాలని, ఈ యాప్ మూలంగా అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న లబ్ధిదారులకు సరుకులు, పోషకాహారం సకాలంలో అందించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. స్పందించకుంటే డిసెంబర్‌లో సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మాబునిస, సిఐటియు నాయకులు జగన్మోహన్, తాజుద్దీన్, ఫాజిల్, అంగన్వాడి కార్యకర్తలు సువర్ణ పాల్గొన్నారు.

చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్‌పై హర్షం ...

విశాలాంధ్ర - అగళి : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం పట్ల స్థానిక టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం బస్ స్టాండ్ ఆవరణంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.చంద్రబాబు నారాలోకేష్ గుండుమల తిప్పేస్వామి నాయకత్వం వర్ధిలాలని నినాదాలు చేశారు. టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. జడ్పీటీసీ ఉమేష్ మాట్లాడుతూ అక్రమంగా పెట్టిన కేసులు నిలవలేవన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా 45 రోజులకుపైగా చంద్రబాబును రిమాండ్‌లో ఉంచారన్నారు. 2024 ఎన్నికల్లో గెలుపును ఎవరు ఆపలేరన్నారు. కార్యక్రమంలో మాజీ కన్వీనర్ సౌకత్ ఆలీ ఎంపీటిసి నాగోజీ, రాజు,రమేష్ శ్యాంసుందర్ పుట్టారాజు దినేష్ హరీష్,యంజారప్ప చిగానగప్ప మల్లేష్ పాల్గొన్నారు

పంచాయతీ, సర్పంచ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు..

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలో తెదేపా కార్యాలయం నందు సోమ వారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత పాత్రికేయులతో మాట్లాడుతూ గత 75 ఏళ్ళుగా దేశ పురోగతికి కారణమైన పంచాయతీ సర్పంచ్ వ్యవస్థను ఈ నాలుగున్నర ఏళ్లలో జగన్ సర్పంచులకు కనీసం కూర్చోడానికి కుర్చీ కూడా లేకుండా చేసిందన్నారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థను తెచ్చి పంచాయతీ భవనాలకు సచివాలయ బోరుల్డు వేసి పంచాయతీ వ్యవస్థకు అడ్రస్ లేకుండా, సర్పంచ్, వార్డు మెంబర్లకు స్థానమే లేకుండా చేసి గ్రామ పరిపాలనా వ్యవస్థను నిర్వీర్యం చేసింది జగన్ ప్రభుత్వమన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థ సర్పంచు అధీనంలోనే ఉంటుందని నమ్మబలికి నేడు జాబ్చార్ట్ లో పూర్తి అధికారాలు మండల స్థాయి అధికారులకు కట్టబెట్టి సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చి గ్రామాల్లో అభివృద్ధికి పడకలేసి రంగులు వేయడం మార్చడమే పనిగా పెట్టుకొన్నాడు జగన్. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే 14,15వ ఆర్థిక సంఘం నిదులు కూడా దారిమళ్లించే పనిలో భాగంగా సర్పంచులకే తెలియకుండా నిధులు కాజేసి సర్పంచులను అప్పులు పాలు చేశారని తాము ఆందోళన చేస్తే వెనక్కు వేస్తామనే కంటి తుడుపు మాటలు చెప్పి, చివరకు ఆ చార్జీలనీ ఈ ఛార్జీలనీ సింహభాగం డబ్బులు దొబ్బేసిన జగన్ చేతిలో గ్రామాబివృద్ధి సర్వనాశనం అవడంలేదా అని వైసిపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆమెతోపాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి హయాంలోనే పేదలకు లబ్ధి

విశాలాంధ్ర-గోరంట్ల: వైసీపీ ప్రభుత్వ హయాంలోనే పేదలకు లబ్ధి చేకూరిందని, ఆదర్శవంతమైన అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. గోరంట్ల మేజర్ పంచాయతీ మూడవ సచివాలయ పరిధిలో సర్పంచ్, మండల కన్వీనర్, మండల జెసిఎస్ ఇంచార్జ్, టౌన్ కన్వీనర్,జిల్లా కోఆప్షన్,వార్డు సభ్యులు, ఎంపీటీసీ ల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మూడో సచివాలయం పరిధిలో గత నాలుగున్నర సంవత్సరాల నుండి 33 సంక్షేమ పథకాల ద్వారా అక్షరల రూ.35,16,23,473లతో అందించిన సంక్షేమ క్యాలెండర్ నేమ్ బోర్డ్ ఆవిష్కరణ చేసి గుమ్మయ్య గారిపల్లి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి డోర్ టు డోర్ క్యాంపియన్ నిర్వహించారు. సర్పంచ్ సరోజ నాగేనాయక్, ఎంపీపీ ప్రమీల మూర్తి,మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, జేసిఎస్ మండల ఇంచార్జి కసిరెడ్డి నరసింహారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మహమ్మద్ పాల్గొన్నారు

దివ్యాంగులకు న్యాయం చేద్దాం..

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

విశాలాంధ్ర-పుట్టపర్తి: చట్టం కల్పించిన సౌకర్యాలను దివ్యాంగులు ఉపయోగించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిర ప్రాంగణంలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాల్లో చదువుతున్న ప్రత్యేక అవసరాలు కలిగిన (దృష్టి ,శ్రావణ లోపం) 15 మంది విద్యార్థులకు ట్యాబులు జాయింట్ కలెక్టర్ టీ.ఎస్. చేతన్, డీఈవో మీనాక్షితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో భాగంగా విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యలో బాగా రాణించాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో విలీన విద్య కోఆర్డినేటర్ ఆనంద్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర- ధర్మవరం: పట్టణాలు నగరాలను పరిశుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న దళిత గిరిజన బలహీన వర్గాలకు చెందిన మున్సిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మి కులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హామీ మేరకు సమాన పనికి సమాన వేతనం ఉద్యోగాలను ఇవ్వలేదని, కార్మికులకు సకాలంలో జీతాలు ఇవ్వనందుకు వినూత్నంగా నాయకులు నిరసన సోమవారం తెలిపారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మికు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ నాయకులు మాట్లాడుతూ ఈ నిరసన కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నగరాల సుందరీకరణ అమృత పట్టణాలు స్వచ్ఛ భారత్ వంటి ఆకర్షణీయమైన పేర్లు పెట్టి కార్మికులతో వెట్టిచాకిరి చేయించడం దారుణమన్నారు.

జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల ముందు తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఉద్యోగాలను శాశ్వతం చేస్తామన్న వాగ్దానాలను తుంగలో తొక్కారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు, కార్మికులు ఇంజనీరింగ్ సెక్షన్ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

న్యాయమే గెలిచింది.. పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-తాడిమర్రి: మండలంలోని అగ్రహారం, మరువపల్లి గ్రామాలలో పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికీ ఒక మొక్కను పెంచు కార్యక్రమంలో న్యాయమే గెలిచిందని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. అగ్రహారం మరువపల్లి గ్రామాలలో పరిటాల శ్రీరాములకు ఘన స్వాగతం ప్రజలు పలికారు. చంద్రబాబు నాయుడుకు రెగులరి బెయిల్ రావడంతో పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం కార్యకర్తలు సంబరాలను చేసుకున్నారు. వైసీపీ నాయకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా చివరకు న్యాయపోరాటమే గెలిచిందని వారు తెలిపారు.

వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడండి.. ఎంపీపీ

విశాలాంధ్ర - అగళి : వేసవిలో నీటి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాందున సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చేపట్టాలని ఎంపీపీ రేణుక కామరాజు అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ రేణుక కమరాజు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ రేణుక కమరాజు మాట్లాడుతూ అగళి చెరువుకు జీవనాడి అయిన సువర్ణముకి సప్లై ఛానల్ కాలువ పటిష్ట పరచి చెరువుకు నీళ్లు అందేవిదంగా అధికారులు చర్య తీసుకోవాలని తెలిపారు.అగళి నుంచి వివిధ మార్గాల్లో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం లేదని సభ్యులు ఆర్టీసీ అధికారులపై మండిపడ్డారు. ఉదయం శిర నుంచి వెళ్లే బస్సు హిందూపురం వరకు కొనసాగించాలని ఆగళి నుంచి పుట్టపర్తి, అగళి నుంచి అనంతపురం పట్టణాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అదే విధంగా అదే విధంగా సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో ఆగళి నుంచి మడకశిర వైపు బస్సు సౌకర్యం కల్పించాలని సభ్యులు డిమాండ్ చేశారు. డిపో మేనేజర్ కు ఎంపీడీవో రవి ప్రసాద్ ఫోన్ చేసి సమస్యను వివరించారు. ఎంఈఓ. చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పాఠశాలలను అభివృద్ధి పరచాలని ఉద్దేశంతో నాడు నేడు గోరుముద్ద, అమ్మఒడి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ విద్య అమలు చేస్తున్నారన్నారు. ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంలో మెనూ ప్రకారం భోజనాలు పెట్టడం లేదని సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఉపాధి హామీ పథకం ఈసి శ్రీధర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన పనుల ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్‌గా లక్ష్మీనారాయణ..

విశాలాంధ్ర-గోరంట్ల: కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్‌గా జీనవాండ్లపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రెండవసారి యధావిధిగా కొనసాగిస్తూ ప్రకటించింది, సోమవారం ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రెండవసారి కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి పెద్దలు మాజీ మంత్రి సిడబ్ల్యుసిసి మెంబర్ రఘువీరా రెడ్డికి, పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కేటీ శ్రీధర్ కి,జిల్లా అధ్యక్షులు సుధాకర్‌కి, పెనుగొండ నియోజకవర్గం ఇంచార్జ్ నరసింహులుకి, కృతజ్ఞతలు తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గాలివీస్తుందని కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అనేక ప్రాజెక్టులు కట్టి, అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఏపీలో కూడా అధికారంలోకి కాంగ్రెస్ పార్టీని తీసుకురావడమే లక్ష్యం అన్నారు.

గ్రంథాలయాలతో ఎంతో ఉపయోగం

విశాలాంధ్ర-తాడిమర్రి: స్థానిక గ్రంథాలయంలో సోమవారం 56వ జాతీయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి సీనానాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు విభిన్న అంశాలతో పట్టు సాధించడానికి వ్యాస రచన, కబాడీ పోటీలు స్వాతంత్ర సమర యోధుల చిత్రాలపై చిత్రలేఖనం పోటీ వాలీబాల్ తదితర ఆటల పోటీలు ఘనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు విజేతలకు హెచ్ఎం అరుణ ఎస్ఓ రాజేశ్వరి గ్రంథాలయ అధికారి శీనానాయక్ చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు గ్రంథాలయ అధికారి డిసీనా నాయక్ పాల్గొన్నారు

ప్రజాదరణతోనే కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలో ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమం మోరబాగల్ గ్రామంలో స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి జటంగి ఈరన్న గురుస్వామి, మహాలింగప్ప, ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోరబాగాల్, వీరజ్జనపల్లి, నాచేపల్లి,గుణే మోరబాగాల్ పంచాయతీలోని బాలేపల్లి ఆచార్యపాల్యం రామయ్యపాల్యం, గ్రామాలలో కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంల్లో ఆప్యాయంగా అనురాగంతో పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీకి పూర వైభవం తీసుకొస్తామని ప్రజలే మా దగ్గర చెప్పుకుంటున్నారని,2024లో జరిగే సార్వత్ ఎన్నికల్లో మంచి ప్రజాదరణతో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని తెలిపారు, ఈ క్రమంలో మోరబాగల్ గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు హనుమంత గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాంతరాజు రామలింగప్ప, ఈరన్న, దేవరాజు పాల్గొన్నారు.



రైతుల పంట పొలాలకు సాగునీరు అందించండి..

బుక్కపట్నం, విశాలాంధ్ర : చెరువు కింద రైతుల పంట పొలాలకు సాగునీరు వదలాలని సత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ రైతు లతో కలిసి తాసిల్దార్ కరుణాకర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అతిపెద్ద చెరువు అయినా బుక్కపట్నం చెరువు కింద ఉన్నటువంటి భూములు బీడు భూములుగా మారిపోతున్నాయని వెంటనే రైతుల కష్టాలను చూసి అధికారులు చొరవ తీసుకొని రైతుల సాగుకు నీరు వదిలి రైతుల కష్టాలు తీరాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లీ రెడ్డి నాయకులు మాజీ ఎంపీపీ బాలు సయ్యద్ భాష గొర్ల కృష్ణ రైతులు శ్రీరాములు సంజీవ రాయుడు జయరాం చంద్రశేఖర్ వెంకటేష్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

న్యాయం గెలిచింది..

బుక్కపట్నంలో టిడిపి సంబరాలు...

విశాలాంధ్ర బుక్కపట్నం : స్కిల్ డెవలప్మెంట్ కేసులో. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు. హైకోర్టు. బెయిల్ మంజూరు చేయడంతో బుక్కపట్నంలో టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. అంబేద్కర్ విగ్రహం, ఎన్టీఆర్ విగ్రహాలకు. పూలమాలలు వేసి. అనంతరం తేరు కూడలి నందు భారీ బాణాసంచి కాల్చి. సంబరాలు చేసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఏ తప్పు చేయకపోయినా. కేవలం రాజకీయ కక్షతోనే. మాజీ ముఖ్యమంత్రిని. 53 రోజులు అనవసరంగా జైల్లో ఉంచారని చెడుపై మంచి గెలిచి. చంద్రబాబు నాయుడుకు. ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిందని. రాబోయే రోజుల్లో. తెలుగుదేశం విజయానికి నాంది అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి. సామకోటి ఆదినారాయణ.కన్వీనర్ మల్లిరెడ్డి మాజీ సర్పంచ్ సాకే యశోద, తెలుగు మహిళా అధ్యక్షురాలు లావణ్య గౌడ, నాయకులు. మాజీ ఎంపీపీ బాలు, సుబ్బారెడ్డి. సయ్యద్ భాష. గొర్ల కృష్ణ, తెలుగు యువత నాయకులు. సుధీర్. మంజు. సతీష్. జనసేన కార్యకర్తలు. బాలాజీ. మహేష్. మన్సూర్ పాల్గొన్నారు.

డిస్ప్లే బోర్డు ఆవిష్కరణ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తిక్కస్వామి నగర్ సచివాలయం వద్ద పలక పోదాం అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏడో వార్డుకు రాష్ట్ర ప్రభుత్వం డిబిటి/నాన్ డిబిటీ ద్వారా సంక్షేమ పథకాలకు(రూ.45.90 కోట్లు)అందజేసే డిస్ప్లే బోర్డును మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరాం రెడ్డి, షేక్ శంషాద్ బేగం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ వైస్ చైర్మన్‌లు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను నేడు వైసీపీ ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి బాట వేసిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బ్రహ్మయ్య ఆచారి, మాజీ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్, రంగనాయకులు, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్య తీసుకోండి

- సిపిఎం నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని టిట్కో వద్ద అక్రమ కట్టడాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు పెద్దన్న, సిపిఎం పట్టణ కార్యదర్శి నామాల నాగార్జున, సీనియర్ నాయకులు ఎస్హెచ్ భాష సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆదినారాయణ, ఆయుఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆర్అండ్.బి ఈఈ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 319,352,353 ఆర్ అండ్‌బి స్థలంలో కొందరు వ్యక్తులు అక్రమ కట్టడాలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వ స్థలాలకు నేడు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారి,కాలనీలు, అదేవిధంగా అపార్ట్మెంట్ నిర్మిస్తున్న ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి, ఆక్రమంగా కట్టడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ప్రజలు సంచరించే ప్రాంతంగా ఏర్పడే ప్రదేశంలో ఇలాంటి అక్రమాలను అరికట్టాలని, లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు తప్పవని తెలిపారు.

26న చిత్రలేఖన పోటీలు..

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 26వ తేదీ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మీయ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించనున్నట్లు ట్రస్టు చైర్మన్ సేట్టిపి జయచంద్రారెడ్డి, వైస్‌చైర్మన్ శెట్టిపి సూర్య ప్రకాష్‌రెడ్డి, డైరెక్టర్లు పరమేష్, రాజశేఖర్ తెలిపారు. సోమవారం మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. వ్యాసరచన అంశం అంబేద్కర్-భారత రాజ్యాంగ నిర్మాత, చిత్రలేఖన అంశం సేవ్ గర్ల్ చైల్డ్ అనే అంశాలపై ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 8, 9, 10 తరగతిలో విద్యార్థులు అర్హులని తెలిపారు. ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు మాత్రమే రావలసి ఉంటుందని, విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9030944717కు సంప్రదించాలని తెలిపారు.

మొక్కలు పంపిణీ కదిలిస్తుంది..

ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం: మొక్కల పంపిణీ ఎంతోమందిని కదిలిస్తుందని ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. సోమవారం ధర్మవరంలోని పార్టీ కార్యాలయంలో టిడిపి ముఖ్య నాయకులతో వారు సమావేశం అయ్యారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఈనెల 23న ఎంపీ రామ్మోహన్ నాయుడు రాక ఉందని, ఆరోజు నిర్వహించాల్సిన కార్యక్రమాలు గురించి దిశానిర్దేశం చేశారు. పార్టీలకు అతీతంగా గ్రామాల్లో ప్రశాంతంగా ఉండాలని తాము చేపట్టిన మొక్కలు పంపిణీ కార్యక్రమానికి విశేష స్పందన రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే అనేక గ్రామాలలో మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగిందని, ఈ విషయం తెలుసుకున్న ఎంపీ. రామ్మోహన్ నాయుడు స్వయంగా ఫోన్ చేసి తాను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటానని తెలపడం నిజంగా శుభదాయకమన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా కేవలం ప్రజల్లో మార్పు కోసమే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు శ్రీరామ్ స్పష్టం చేశారు. ఫ్యాక్షన్‌కి వ్యతిరేకంగా చెట్లు నరికే విష సంస్కృతికి ముగింపు పలకాలన్న ఉద్దేశమే అన్నారు.

ఇండియా ఉమెన్స్ జూడో లీగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా కరాటే మాస్టర్ ఇనాయత్ భాషా ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటేలో ఉత్తమ శిక్షణ ఇచ్చి మంచి గుర్తింపు పొందారు. ఇందులో భాగంగా ఈనెల కేరళలో 21వ తేదీ నుండి 24వ తేదీల్లో వీఎన్కే ఇండోర్ స్టేడియంలో జరిగే థర్డ్ కేలో ఇండియన్ ఉమెన్స్ జూడోలిక్ ఛాంపియన్షిప్లో ధర్మవరం జూడో క్లబ్ విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని జూడో కోచ్ ఇనాయత్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ మేరీ వర కుమారితో పాటు ఉపాధ్యాయుల బృందం కలిసి కలో ఇండియా ఉమెన్స్ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు జూడో డ్రస్సులు విరాళంగా అందజేశారు. పోటీలకు ఎంపికైన వారిలో పదవ తరగతి కే.అర్చన, జి.ఉషారాణి, 8వ తరగతి సాయి ప్రియ, 7వ తరగతి పి.సుష్మిత, యువ సంధ్య, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా పోటీలకు ధర్మవరం ఆణిముత్యం..

విశాలాంధ్ర-ధర్మవరం: అంతర్ జిల్లా బాస్కెట్బాల్ పోటీలకు ధర్మవరం లోని సుందరయ్య నగర్ శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థి డి. తరుణ్ ఎంపిక కావడం జరిగిందని హెడ్మాస్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్-17 విభాగం లో పదవ తరగతి చదువుతున్న టీ.తరుణ్ ఎంపిక పట్ల వారు సంతోషాన్ని ప్రకటించారు. గత నెల అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాలలో ఈ ఎంపికలు జరిగాయని తెలిపారు. అనంతరం ఎంపికైన విద్యార్థికి పాఠశాల హెచ్ఎం తో పాటు ఫిజికల్ డైరెక్టర్ వీర, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థులు, పాఠశాల కమిటీ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో